# ముద్దు - by మురళి టి మోహన్

Back Home

గటిపై నాట్యమాడు నీ నిశివాలు జడపై
మారదా నా ముద్దు మల్లెల హారముగను !
పాల మీగడలాటి నీ ఫాలభాగముపై
మారదా నా ముద్దు కస్తూరి తిలకముగను !
వలపులు కులుకు నీ సోగకన్నులపై
మారదా నా ముద్దు నల్లని కాటుకగను !
తాకిన కందు నీ చెక్కుటద్దములపై
మారదా నా ముద్దు దిష్టి చుక్కగను !
అమ్రుతము వర్షించు నీ చిగురుటదరములపై
మారదా నా ముద్దు చిరుదరహాసముగను !
మీటిన పగులు నీ మెరుగు పాలిండ్లపై
మారదా నా ముద్దు చందనలేపనముగను !
లయలు హొయలు చేయు నీ లేలేత నడుముపై
మారదా నా ముద్దు బంగరు వడ్డాణముగను !
పూర్ణచంద్రుని పోలు నీ నాజూకు నాభిపై
మారదా నా ముద్దు నెరచీర కుచ్చెళ్ళుగను !
హంసగమనము చేయు నీ పారాణి పాదములపై
మారదా నా ముద్దు వెండి అందియలుగను !
వర్షించగ ముద్దులు నీ నునివెచ్చని మేనిపై
శోభిల్లవా నీవు నా శృంగార దేవతగను !!

మీ సలహాలు, సూచనలు, అభిప్రాయాలు రచయిత మురళి టి మోహాన్ కి తెలియపరచండి.